885) కురంజి

ప॥ కొత్తపెండ్లి కూతురు కొంకు దేరీ దేరదు। చిత్తగించి నీవైన చేయి వట్టవయ్యా॥

చ॥ చిమ్ముచు నీమోము చూచీ సిగ్గుతో దగ్గరదు। కొమ్మ సంగడి నీవైన కూచుండవయ్యా।
కమ్మి నవ్వులను నవ్వీ కలసి మాటలాడదు। పమ్మి నీవైన నాపెతో పలుకవయ్యా॥

చ॥ ఆలవట్టము విసరే నంటి ముట్టి పెనగదు। తేలించి యాపె వెరపు తెలుపవయ్యా।
కాలు దొక్కీ నిన్ను నిట్టె కాకదేర గలయదు। పోళీ నీవే కాగిట బొదుగవయ్యా॥

చ॥ తనలోనే మోహించీ దంటతనము నేరదు। ననుపులే యాకెతోడ నడపవయ్య।
యెనసె శ్రీవేంకటేశ యింతి నిన్ను మెల్లనె। మనసిచ్చి యిటులానె మన్నించవయ్యా॥